# జిల్లాలోని బీసీ హాస్టల్లలో అడ్మిషన్లు పెంచాలి

### – మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 28**

జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో అడ్మిషన్లు పెంచాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్. నిర్మల జ్యోతి సోమవారం నాడు తూర్పునాయుడుపాలెం లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డా. స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, హాస్టళ్లలో ప్రవేశాల పెంపు తదితర అంశాలపై మంత్రి ఆమెతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. జిల్లాలోని బీసీ హాస్టల్లలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై దృష్టి పెట్టాలని మంత్రి డా.స్వామి ఆమెకు సూచించారు.



పెన్ పవర్
ప్రకాశం

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









**వలేటివారిపాలెం పెన్ పవర్, జూలై 28**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలో సోమవారం ఉదయం జరిగిన సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.వైసిపి ఐదేళ్ల పాలల్లో జనని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అందించామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని పెన్షన్ 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పెన్షన్ 4 వేలకు పెంచారని, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం అందించామని మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తున్నామని త్వరలో రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు జమ చేస్తామని తెలియజేశారు.గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినచో వాటి సత్వర పరిష్కారాన్ని కృషి చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, వలేటి నరసింహం, గ్రామ సర్పంచ్ సాధు సుమలత, ఎంపీటీసీ నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు, వలేటి మధు, కాకుమాని మాల్యాద్రి, గుత్తా మహేశ్వరరావు, గుత్తా కొండయ్య, తిరుపతి స్వామి, కొంకా రమేష్, మన్నం మధు,, పరిటాల శివ, గుత్తా అచ్యుత్, గుత్తా మధు యలమద మహేష్, సాధు చెన్నకేశవులు , చెరువుపల్లి సాంబయ్య, నవులూరి రాజా రమేష్, ప్రగడ శ్రీనివాసులు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం కాకుమాని అశోక్, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లికి వందనం గ్రీవెన్స్ పరిష్కారంలో ప్రాధాన్యం ఇవ్వాలి

### – జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 28**

తల్లికి వందనం పథకంలో గ్రీవెన్స్ లను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. అభివృద్ధి సంబంధిత కార్యక్రమాలపై సోమవారం ఆమె ప్రకాశం భవనము నుంచి మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తల్లికి వందనం పథకంలో ఈ-కేవైసీలను మంగళవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. హౌసింగ్ పథకంలో ప్రతివారం స్పష్టమైన పురోగతి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పలు మండలాలలో ఏ.ఈ.ఈ. పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఇది ప్రభావం చూపుతున్నదని హౌసింగ్ పి.డి. శ్రీనివాస ప్రసాద్ ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీనిపై ఆమె స్పందిస్తూ చురుకుగా ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఈ బాధ్యతలు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. మంగళవారం సాయంత్రంలోగా దీనికి సంబంధించిన జాబితాను తనకు పంపాలన్నారు. ఇళ్ల నిర్మాణ పురోగతిపై ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. వచ్చామా... నా పని చేసుకున్నామా... వెళ్ళామా... అనే ధోరణితో కాకుండా ప్రజలతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ ఇతర సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని కలెక్టర్ చెప్పారు. సిబ్బంది పనితీరుతో పాటు ప్రవర్తన కూడా అత్యంత కీలకమని ఆమె ఉద్ఘాటించారు. పీ – 4 పథకంలో మార్గదర్శకులను త్వరగా గుర్తించాలని కలెక్టర్ చెప్పారు. ఇప్పటికే గుర్తించిన జాబితాలో అర్హులకు స్థానం లేనట్లయితే అలాంటి వారిని కూడా గుర్తించేందుకు గ్రామ సభలను త్వరగా నిర్వహించాలని అన్నారు. పారిశుద్ధ్యంతో పాటు ఇతర సేవలపై ఐ.వి.ఆర్.ఎస్. ద్వారా ప్రభుత్వం నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నందున ఆయా సేవల నిర్వహణలో నిర్లక్ష్యం ఎంతమాత్రమూ ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ దిశగా క్షేత్రస్థాయి సిబ్బందిపై స్థానిక అధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆమె చెప్పారు. ఉపాధి హామీ పథకములో వ్యవసాయ అనుబంధ పనులు చేపట్టడానికి అధిక ప్రాధాన్యమిచ్చి వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉద్యాన పంటల సాగు, ఫారం పాండ్స్, ఫిషింగ్ పాండ్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. జిల్లాలో వ్యవసాయ పనులు ఇంకా ఊపందుకోనందున ఉపాధి పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సగటు రోజువారీ వేతనం కూడా పెరిగేలా చూడాలన్నారు. నీటి సంరక్షణ కోసం చేపట్టే పనుల ఫోటోలను తనకు పంపించడంతో పాటు సంబంధిత కేంద్ర ప్రభుత్వ వెబ్ సైట్ లో కూడా అప్లోడ్ చేయాలని అన్నారు. పల్లె పండుగ -2 లో భాగంగా ప్రభుత్వం మన జిల్లాకు 1458 క్యాటిల్ షెడ్స్ ను లక్ష్యంగా నిర్దేశించినందున వీటికి త్వరగా అనుమతులు తీసుకుని నిర్మాణ పనులు చేపట్టేలా దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, సిపిఓ స్వరూప రాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సారూ! పొదిలిలో జైలు ఏర్పాటు చేయరా?

**పొదిలి, పెన్ పవర్, జూలై 28**

"రాజుల సొమ్ము రాళ్లపాలు"అనే సామెత ప్రభుత్వ జైళ్ళ శాఖకు ఇట్టే సరిపోతుంది. ఎందుకంటారా! పొదిలిలో జైళ్ల శాఖ చేసిన నిర్వాకం చూస్తుంటే ఇది నిజమే అనిపిస్తుంది జిల్లాకు నడి కూడలి ప్రాంతమైన పొదిలి పట్టణంలో ప్రభుత్వం కొన్ని ఏళ్ల క్రితం జైలు ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించింది. అలాగే స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయాల సముదాయం వద్ద గల ప్రదేశంలో జైలు నిర్మాణం చేపట్టింది అయితే జైలు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదు. మరి కొంత కాలానికి జైళ్ల శాఖ కళ్ళు తెరి చి, అసంపూర్తిగా ఉన్న జైలు నిర్మాణం కోసం నడుం బిగించింది అందుకోసం ప్రభుత్వం మళ్లీ నిధులను కూడా కేటాయించడం జరిగింది. జైలు నిర్మాణపు పనులు మాత్రం పూర్తిస్థాయిలో జరగకపోవడం ఆ శాఖ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. జైళ్ల శాఖ అధికారులు రావడం, నిరుపయోగంగా పడి ఉన్న జైలు ప్రాంతాన్ని చూసి వెళ్లడమే తప్ప నిర్మాణ పనులను మాత్రం చేపట్టిన దాఖలాలు లేవని ప్రజలు ఆక్షేపిస్తున్నారు. పొదిలి పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, పోలీసు సర్కిల్ కార్యాలయం, స్టేషన్ తదితర కార్యాలయాలు





ఉన్నప్పటికీ జైలు నిర్మాణ పనులు మాత్రం ఆ శాఖ చేపట్టకపోవడాన్ని పలువురు తీవ్రం గా దుయ్యబడుతున్నారు. పొదిలి కోర్టులో రిమాండ్ కు గురి అయ్యే నిందితుల ను దర్శి, మార్కాపురం, ఒంగోలు తదితర ప్రాంతాలకు తరలించేందుకు పోలీసు లు వ్యయ ప్రయాసలు పడాల్సి వస్తోంది. లక్షలాది రూపాయల నిధులు ఖర్చు పెట్టి జైలు నిర్మాణ పనులు చేపట్టిన ఆ శాఖ అధికారులు అర్ధాంతంగా పనులను ఆపివేయడం, జైలు నిర్మాణపు పనులు చేపట్టకుండా మొఖం చాటేయడం పట్ల పలువురు తీవ్రంగా విమర్శలు గుర్తిస్తున్నారు నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ, ప్రజాధనం వృధా అయిందని పలువురు ఆక్షేపిస్తున్నారు. జైళ్ళ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పొదిలిలోని జైలు ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, పొదిలిలో పూర్తిస్థాయిలో జైలు నిర్మాణపు పనులు చేపట్టి, జైలు ప్రారంభం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దామావారి దేవర కొలుపులలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే...

**గుడ్లూరు, పెన్ పవర్, జూలై 28**

మండల కేంద్రమైన గుడ్లూరులో జరుగుతున్న దామా వారి దేవర కొలుపుల కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దేవర కొలుపుల సభ్యులు, టీడీపీ నాయకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం దేవర కొలుపుల వారు శాలువాతో ఎమ్మెల్యేను సత్కరించారు. దేవర కొలుపులను, గుడి ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భక్తి కార్యక్రమాలను వీక్షించి, దేవరకు టెంకాయను కొట్టి, భక్తితో నమస్కరించి, అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా





కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు దామా. వెంకటేశ్వర్లు, పువ్వాడి వేణు, దామా సోమనాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఉన్నం వెంకటేశ్వర్లు, దామా బ్రహ్మయ్య, దామా శ్రీనివాసులు, దామా రాములు, ఉమ్మనేని సుబ్బారావు, మాజీ మండల అధ్యక్షులు మేకల మాల్యాద్రి, మాజీ సర్పంచ్ మేకపోతుల రాఘవులు, మాజీ జిల్లా టీడీపీ బీసీ నాయకులు చిత్తారి మల్లికార్జున, నియోజకవర్గ బీసీ నాయకులు మద్దసాని కృష్ణ, మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ రవణమ్మ, సింగమనేని పద్మావతి మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పాలనతోనే అన్ని విధాల దేశ అభివృద్ధి సాధ్యం

### జిల్లా బిజెపి కిసాన్ మోర్చా నాయకులు చంద్రశేఖర్ స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జూలై 28**

ప్రధాని నరేంద్ర మోడీ పాలనతోనే భారతదేశం అన్ని విధాల అభివృద్ధి సాధిస్తుందని జిల్లా బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ చెప్పారు సోమవారం నాడు పొదిలి దగ్గర పంచాయతీ పరిధిలోని రాజుపాలెం గ్రామంలో నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద బలహీన బడుగు వర్గాలకు ఎంతగానో తోడ్పడుతున్నాయని చెప్పారు ఆ గ్రామంలోని ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు, వాటికి సంబంధించిన కరపత్రాలను కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రశేఖర్ తో పాటు పలువురు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# వికలాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ



**గిద్దలూరు పెన్ పవర్ జులై 28**

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శ్రీను అనే దివ్యాంగునికి ట్రై సైకిల్ ను సోమవారం నాడు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పంపిణీ చేశారు. ట్రై సైకిల్ అంద జేయడం పట్ల శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ చెక్కు పంపిణీ



**గిద్దలూరు పెన్ పవర్ జులై 28**

గిద్దలూరు మండలం, కృష్ణంశెట్టిపల్లి గ్రామంలో గోరా నారాయణమ్మ కు సోమవారం నాడు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు రూ. 55,100 -00 ల,పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో కృష్టంసెట్టిపల్లె మాజీ ఎంపీటీసీ పాలగుళ్ల ప్రతాప్ రెడ్డి ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరి సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ బాలీశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ పిల్లలకు నాణ్యమైన భోజనం

### బీసీ హాస్టల్ వార్డెన్ కొండేపి ప్రసాద్ -వారు తమ సొంత పిల్లలుగా భావిస్తున్నాం.

### పిల్లల విషయంలో ఎలాంటి రాజీ లేని పోరాటం -ప్రభుత్వ మెనూ ప్రకారమే అన్ని ఏర్పాట్లు.







**పెన్ పవర్, కంభం జూలై 28**

ప్రభుత్వ వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులను వార్డెన్లు తమ సొంత పిల్లలుగా భావించి వారికి ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్నామని కంభం బిసి హాస్టల్ వార్డెన్ కొండేపి. ప్రసాద్ తెలిపారు. బిసి హాస్టల్లో విద్యార్థులకు వసతుల తో పాటు ఎలాంటి ఇబ్బందులు లేవని అన్ని రూములలో పరిశుభ్రతపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వంటశాల సైతం మరింత సులభంగా పరిశుభ్రంగా చేయడానికి అన్ని వసతులు ఉన్నాయన్నారు .విద్యార్థులకు అందించే ఆహారంలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా చూస్తున్నామని స్టడీ క్లాసులు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పూర్తి వసతులు కల బిల్డింగులు ఆ పిల్లలే మా పిల్లలుగా భావించి నిత్యం అందుబాటులో ఉంటూ వారి వ్యక్తిగత శ్రద్ధ పై దృష్టి పెడుతున్నామన్నారు. సాయంత్రం వేళ పిల్లలు కలిసి మెలిసి చదువుకోవడానికి మంచి ప్రమాణాలతో శ్రద్ధ చూపుతున్నామన్నారు. దీంతో ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందుతుంది అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. చక్కటి నీటి వసతి ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులో ఉన్నాయన్నారు. నిత్యం ఏ విద్యార్థికైనా బాగా లేకపోయినా వెంటనే వైద్యులను సంప్రదించి వారికి తగిన మందులు కూడా అందజేస్తున్నామన్నారు. ప్రతిరోజు ప్రభుత్వం అందజేసిన మెనూ ప్రకారమే పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వసతులపై ఎలాంటి అభ్యంతరాలు లేవని తేల్చి చెప్పారు.

# కష్టపడే కార్యకర్తలకు తెలుగుదేశం లోనే సరైన గుర్తింపు

### పొదిలి మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఇమాంస స్పష్టం



**పొదిలి, పెన్ పవర్, జూలై 28**

కష్టపడే కార్యకర్తలకు తెలుగు దేశం పార్టీలోనే సరైన గుర్తింపు ఉంటుందని పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంస చెప్పారు ఆయన సోమవారం నాడు పొదిలిలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా ప్రారంభమైన నా ప్రస్థానం చైర్మన్ స్థాయికి చేరుకోవడం ఎంతో సంతోషదాయ కమన్నారు తెలుగుదేశం పార్టీలో కష్టపడే నిజమైన కార్యకర్తలకు సరైన గుర్తింపు ఉంటుంది అనేందుకు తన రాజకీయ జీవితమే ప్రత్యక్ష నిదర్శన మని ఇమాంస చెప్పారు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయ ణరెడ్డి అండదండలతో, ఆయన తనయుడు యువకిశోరం కందుల విగ్నేష్ రెడ్డి సహకారంతో తనకు పదవి దక్కిందని ఆయన చెప్పారు మార్కెట్ కమిటీ చైర్మన్ గా రైతుల అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు పొదిలి, కొనకనమిట్ల, తల్లు పాడు రైతులకు ధాన్యం నిలువ చేసుకు నేందుకు 600 మెట్రిక్ టన్నుల నుండి 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్ అవసరం ఉన్నట్లు గుర్తించామన్నారు ఈ విషయాన్ని శాసనసభ్యులు నారాయణరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి, సమస్య పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని ఇమాంస చెప్పారు తనకు పదవి రావడం పట్ల తన సామాజిక వర్గం ఎంతో సంతోషంగా ఉన్నట్లు ఆయన తెలిపారు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటింటికి తిరిగి, లబ్ధిదారులకు అందజేయడంతో పాటు వారి యోగక్షే మాలను అడిగి తెలుసుకుంటున్న శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి చేస్తున్న కృషి ఎంతైనా ప్రశంసనీయమని ఇమాంస అన్నారు తనకు పదవి రావడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు రాష్ట్ర మంత్రులు వివిధ స్థాయి నాయకులకు డాక్టర్ ఇమాంస తన కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాధితులకు తక్షణ న్యాయం

### గ్రీవెన్స్ కు 84 ఫిర్యాదులు -జిల్లా ఎస్పీ ఏ. ఆర్. దామోదర్

**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు పెన్ పవర్ జులై 28**

ప్రజా సమస్యలు పరిష్కరించి బాధితులకు తక్షణ న్యాయం అందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ పేర్కొన్నారు సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కు 84 అర్జీలు అందినట్లు తెలిపారు. దర్శి మండలానికి చెందిన ఒక వ్యక్తి తన వ్యవసాయ పనుల నిమిత్తం పాత ట్రాక్టర్ అవసరమయ్యే పలుచోట్ల తిరుగుతూ ఉన్న సమయంలో, కడప జిల్లా, దువ్వూరు మండలానికి చెందిన ఒక వ్యక్తి తన వద్ద పాత ట్రాక్టర్ ఉందని రూ. 1,80,000







తీసుకున్నాడు. మూడు నెలలు గడిచిన తర్వాత ట్రాక్టర్ కు సంబంధించిన వ్యక్తి నాపై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని, తనకు ట్రాక్టర్ లేదా డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి మోసం చేశాడని, దర్శి మండలానికి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. గిద్దలూరు చెందిన ఓ వ్యక్తి తన కుమారుడికి మున్సిపాలిటీలో ఉద్యోగం, ఇల్లు ఇప్పిస్తానని చెప్పి, తన వద్ద నుంచి రూ.5,50,000 తీసుకొని, ఉద్యోగం లేదా ఇల్లు ఇప్పించకపోగా, తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే బెదిరిస్తున్నారని, గిద్దలూరు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎస్సీ/ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అతి చనువు అనర్థాలకు దారితీస్తుంది

### విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ కోర్సు ఎంతో కీలకమైంది.

### భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యార్థినీ విద్యార్థులు చదువుపై దృష్టి పెంచాలి.

### కొమరోలు ఎస్సై నాగరాజు హితవు



**కొమరోలు పెన్ పవర్ జూలై 28**

విద్యార్థినీ విద్యార్థులలో అతి చనువు ఎక్కువ సమయం కలసి మాట్లాడుకోవటం అనర్థాలకు దారితీస్తుందని కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు హితవు పలికారు .సోమవారం కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి ఆ కళాశాల ప్రిన్సిపాల్ సద్గుణ రావు అధ్యక్షత వహించగా, ఎస్సై నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కోర్సు తో పాటు ఆ వయస్సు ఎంతో కీలకమైందని అన్నారు. కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు కలసి



మాట్లాడుకోవడం, కలిసి చదువుకోవటం ,చదువు గురించి చర్చించుకోవడం తప్పులేదని, అయితే అతి చనువు ఎక్కువ సమయం కలిసి మాట్లాడుకోవడం నేక అనర్థాలకు దారితీస్తుందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థినీలు విద్యార్థులతో అవసరం ఉన్నంతవరకు పరిమితికి లోబడి మాట్లాడాలని ,అంతేకాని గంటల తరబడి అనవసర విషయాలు చర్చించడం మంచిది కాదని అన్నారు. విలువైన సమయాన్ని చదువుకు కేటాయించాలని, ఉజ్వల భవిష్యత్తుపై కలలు కంటూ ఆ కలలను సార్థకం చేసుకునేందుకు వీలుగా ఆ దశగా అడుగులు వేస్తూ మనసును చదువుపై కేంద్రీకరించాలని ఆయన సూచించారు. ఇటీవల కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్ల ప్రభావంలో పడి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని ,సెల్ ఫోన్లు మంచికి ఎంతవుగా ఉపయోగపడతాయో, సెల్ఫోన్ల ద్వారా చెడు ప్రభావాలు కూడా ఎక్కువగా పడతాయని, అందువల్ల విద్యార్థులు అవసరాల మేరకే సెల్ ఫోన్లు ఉపయోగించుకోవాలన్నారు. కళాశాలలో బాలికల పట్ల అధ్యాపకులు ,తోటి బాలురు కానీ అసభ్యకరంగా ప్రవర్తించినా, లేక కళాశాల బయట ఆకతాయిలవల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగినచో వెంటనే తమ దృష్టికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకుల ద్వారా, లేదా తల్లిదండ్రుల ద్వారా, లేదా స్వయంగా విద్యార్థులే తమ తెలియజేయాలని ఆయన సూచించారు .సమస్యలు ఉత్పన్నమైన వెంటనే వాటిని ప్రాథమిక స్థాయిలోనే అరికట్టగలిగితే సమస్యలు జఠిలమై తీవ్రస్థాయికి వెళ్లే అవకాశం ఉండదని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపకులు కూడా విద్యార్థుల ప్రవర్తన ,వారి క్రమశిక్షణ ,నడవడిక తో పాటు బాల బాలికలు ఎక్కువ సమయం కలిసి మాట్లాడుకోవడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సద్గుణ రావు మాట్లాడుతూ తాను ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కళాశాలపై దృష్టి సారించి విద్యార్థులకు అందుతున్న విద్యా బోధనతో పాటు విద్యార్థుల ప్రవర్తన, క్రమశిక్షణ ,అధ్యాపకుల పనితీరు తదితర వాటిని గమనిస్తూ . కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లుగా పేర్కొన్నారు . కళాశాల అధ్యాపకులు కూడా సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ కళాశాల ప్రగతికి సహకరిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సద్గుణ రావు, అధ్యాపకులు ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 28**

మండలంలోని పిల్లిపల్లి గ్రామం లోని ఎస్సీ పాలెం నకు చెందిన అంగన్వాడీ టీచర్ గంగిపోగు తబితా ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి 62,480 రూపాయలను గంగిపోగు తబితా కుమారుడు బాబుకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకట కొండయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎనుమల రమణారెడ్డి, సీనియర్ నాయకులు గొర్ల అల్లూరయ్య, మైలారి శేఖర్, ఆవుల నారు జనార్ధన్, గంగిపోగు సన్నీ పాల్గొన్నారు.



# సబ్ జైల్‌ను తనిఖీ చేసిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి ఇబ్రహీం షరీఫ్








**గిద్దలూరు పెన్ పవర్ జులై 28**

గిద్దలూరు పట్టణంలోని సబ్ జైల్ ను ప్రకాశం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ యస్.కె. ఇబ్రహీం షరీఫ్ సోమవారం తనిఖీ చేశారు .ఈ సందర్భంగా జైల్లో ఉన్న ప్రతి ఒక్కరి కేసుల వివరములను ఆరాతీశారు. క్షణికావేశంలో చేసిన తప్పిదాలే నేరాల కు కారకాలౌతాయని ,మార్పు రావటం కోసమే జైలులో ఉంచుతున్నారని, జైలు జీవితమును అనుభవించిన తర్వాత మంచి పౌరులుగా మారాలన్నారు. కుటుంబంలోని ఒక వ్యక్తి జైలులో ఉండటం వలన వారి కుటుంబ సభ్యులు ఎంతో వెధకు గురవుతున్నారు ,ఆ కుటుంబ సభ్యులను సమాజం చిన్న చూపు చూడబడుతుందని , కావున జైల్లో ఉంచబడిన ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులను, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బయటికి వెళ్లిన తర్వాత ఏటువంటి సమాజాహితము కానీ పనులు చేయవద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి మాత్రమే ప్రవర్తించాలన్నారు. ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును, త్రాగుడు మొదలగు వ్యసనాలకు ఖర్చు చేసి ఓంటిని, ఇంటిని గుల్ల చేసుకోవద్దన్నారు. లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనమును గాని లేక ఏ రకమైన మోటారు వాహనమును నడుపుట చట్టరీత్యా నేరమని, మద్యం త్రాగి వాహనములు నడిపితే శిక్షార్హులవుతారని అన్నారు. అరెస్టు ,బెయిల్ ఉచిత న్యాయ సహాయము గురించి తెలియజేశారు. ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలను , సరుకుల నాణ్యతను పరిశీలించారు. కూరల్లో వాడే పచ్చిశనగపప్పు క్వాలిటీ బాగుండలేదని వెంటనే వాటిని వెనక్కు పంపి కాంట్రాక్టర్ ద్వారా మంచివి తెప్పించాలని ఆదేశించారు .మంచినీటి వసతిని ,జైలు పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరిండెంట్ యూ. లింగారెడ్డి ,ప్యానల్ న్యాయవాది ఎన్. అహల్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు, కోర్టు సిబ్బంది ,జైలు సిబ్బంది , ఖైదీలు పాల్గొన్నారు.

## అర్హతగల ప్రతీ విద్యార్థికీ రవాణా అలవెన్స్ అందేలా చర్యలు చేపట్టాలి

ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ గోవర్ధన్ సూచన



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 28**

అర్హత గలిగిన ప్రతీ విద్యార్థికీ రవాణా అలవెన్స్ అందేలా చర్యలు చేపట్టాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్థానిక మండల విద్యా అధికారి ఎం.గోవర్ధన్ సోమవారం సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గోవర్ధన్ మాట్లాడుతూ లీప్ యాప్ నందు విద్యార్థుల రవాణా అలవెన్సు కోసం ప్రత్యేకంగా ఒక టైల్ ఏర్పాటు చేయబడిందని, దీనిలో నిబంధనలకు లోబడి అరత గల ప్రతీ విద్యార్థి కి నెలకు రూ:600/- చొప్పున, సంవత్సరానికి రూ:6000/- లు ప్రయాణ భత్యం అందజేయ నున్నారన్నారు. కావున అర్హత గల విద్యార్థుల పేర్లు నమోదు అయ్యేలా చూడాలని అందరూ ప్రధానోపాధ్యాయులను కోరుతున్నానన్నారు. అలాగే నమోదు చేసుకోవడానికి ప్రైమరీ తరగతులు అనగా 1 నుండి 5వ తరగతి వరకు ఒక కిలో మీటర్ దూరం కంటే ఎక్కువ ఉండాలని, 6 నుండి 8 తరగతుల వారు 3 కిలోమీటర్ల దూరం కంటే ఎక్కువ ఉండాలని, 9 మరియు 10 తరగతులవారు 5 కిలోమీటర్ల దూరం కంటే ఎక్కువ దూరం నుండి పాఠశాలకు వస్తున్నయితే అటువంటి విద్యార్థులు దీనికి అర్హులు అని ఎంఈఓ గోవర్ధన్ తెలియజేశారు.

## క్యూఆర్ కోడ్ కరపత్రాలతో గడప గడపకు వైసీపీ

**రామాయపట్నంలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ.**



**ఉలవపాడు, పెన్ పవర్, జులై 28:**

ఉలవపాడు మండలంలోని రామాయపట్నం పంచాయతీ పరిధిలో రెడ్డిపాలెం నందు కందుకూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు, బాబు షూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గడప గడపకు తిరిగి కూటమి మోసాలను క్యూ ఆర్ కోడ్ కరపత్రాలతో వివరించడం జరిగినదని మండల వైసీపీ అధ్యక్షులు నన్నం పోతురాజు సోమవారం తెలిపారు. రామాయపట్నం పంచాయితీలోని రెడ్డిపాలెంలో ఈ కార్యక్రమం నిర్వహించి, గడప గడపకు తిరిగి కార్యక్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ తోట మల్లికార్జున్ నియోజకవర్గ ఎంప్లాయిస్%ఇ% పెన్షనర్ల అధ్యక్షులు మర్లపాటి ఆదాం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మండల వైస్-ఎంపీపీ సయ్యద్ ఫజల్ స్థానిక ఎంపీటీసీ గొల్లమూరి శ్రీహరి మాజీ జడ్పిటిసి కోటు కోటిలింగం మాజీ సి హెచ్ సి బోర్డ్ సభ్యులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య సయ్యద్ దస్తగిరి సన్నిబోయిన సుధాకర్ జంపని అనురాధ ఆవుల చిన్న సోమయ్య జమ్మూ మాదవ గొల్లమూరి వెంకటేశ్వర్లు పులుగు శ్రీనివాసులు ధోని మల్లికార్జున గొల్లమూరి జగదీష్ కుమార్ దన్యాసి కోటేశ్వరరావు జమ్మ మనోజ్ నరాల కోటయ్య రాసాని మునిశేఖర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని భూ వర్షినిని అభినందించిన ఎస్సై నాగరాజు

**మొదటి సంవత్సరం పరీక్షలలో 470 మార్కులకు 463 మార్కులు సాధించిన భూ వర్షిని.**

**కళాశాలకే గర్వకారణం అంటూ ఎస్సై నాగరాజు అభినందనలు.**

**కొమరోలు పెన్ పవర్ జూలై 28**

కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం కోర్స్ చదువుతూ గత మార్చిలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన కదం భూ వర్షిని ని సోమవారం కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం కొమరోలు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తున్న సమయంలో ప్రిన్సిపాల్ సద్గుణ రావు, ఆ కళాశాల అధ్యాపకులు ప్రభాకర్ భూ వర్షిని ని ఎస్ఐ నాగరాజుకు పరిచయం చేస్తూ ఈ ఏడాది నిర్వహించిన ఇంటర్మీడియట్ పరీక్షలలో భాగంగా మొదటి సంవత్సరం పరీక్షలలో కదం భుహర్షిని ఎంపీసీ గ్రూపులో ఇంగ్లీష్ మీడియంలో 470 మార్కులకు 463 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిందని తెలిపారు. మొదటగా వెలువడిన ఫలితాల ఫలితాలలో భూ వర్షిని కి 453 మార్కులు వచ్చాయని ,అయితే ఆ మార్కుల తృప్తి పడక పట్టుదల, కృషితో బెటర్మెంట్ పరీక్షలు రాసి మరో 10 మార్కులు సాధించి 463 మార్కులతో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిందని వివరించారు. దీనితో ఎస్ఐ నాగరాజు భూ వర్షిణిని అభినందిస్తూ అత్యధిక మార్కులు సాధించి కళాశాలకు, కొమరోలుకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలవడం అభినందనీయమని కోరుకుంటూ ,ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో కూడా



అత్యధిక మార్కులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు . కళాశాలలో చదువుతున్న మిగిలిన విద్యార్థులు కూడా భూ వర్షిని లోని కృషి పట్టుదలను ఆదర్శంగా తీసుకొని ద్వితీయ సంవత్సరం పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి బంగారు భవిష్యత్తు వైపు పయనించాలని ఆయన కోరారు. భూ వర్షిని అత్యధిక మార్కు లు సాధించేందుకు కృషిచేసిన కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపకులను ఆయన అభినందించారు. ఆ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సద్గుణ రావు, అధ్యాపకులు ప్రభాకర్, మహిళా పోలీస్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందింపచేయాలి





**అర్ధవీడు, పెన్ పవర్, జులై 28**

విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందింప జేయడమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యమని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు అన్నారు. జనవిజ్ఞాన వేదిక అర్ధవీడు మండలశాఖ ఆధ్వర్యంలో మండల మహా సభను స్థానిక డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం నందు యం. తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, ప్రశ్నించే తత్వం, సృజనత్మాకత ని పెంపొందించేందుకు జెవివి నిర్వహించే చెకుముకి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. జిల్లా నాయకులు ఆర్. రంగరాజు మాట్లాడుతూ శాస్త్రసాంకేతిక రంగంలో అభివృద్ధి సాధించినా మూఢ నమ్మకాలు, మూఢ విశ్వాసాలు సమాజాభివృద్ధికి అవరోధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 9,10 తేదీలలో గిద్దలూరు లో జరిగే జిల్లా మహాసభలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మండల అధ్యక్షులు యం. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కూల్డ్రింక్స్ వలన ఆరోగ్యం పాడవుతుందని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత కార్యక్రమాలు నిర్వహించేలా ప్రజలలో చైతన్యం రావాలన్నారు. ఎ. మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించినప్పుడే శాస్త్రీయ సమాజం ఏర్పడు తుందన్నారు. యం. కేసిరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరు దేశభక్తి కలిగివుండాలని, పర్యావరణాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యతని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీ ఏర్పడింది. మండల గౌరవాధ్యక్షులుగా మామిళ్ళ తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు :అటుకర మల్లికార్జున రావు, ఉపాధ్యక్షులు :యస్. బాబురావు, ప్రధాన కార్యదర్శి యం. కేసిరెడ్డి, కార్యదర్శులు డి. నర్సయ్య, వై. విజయకుమార్, సహాయక కార్యదర్శి :పి. రాజగోపాల్ రెడ్డి, కోశాధికారి :డి. గురవయ్య, చెకుముకి కన్వీనర్ :జె. రవికిరణ్, కార్యవర్గ సభ్యులు :యస్. మల్లికార్జున రెడ్డి, బి. రమణ, కె. శ్రీనివాసులు, నరేష్. కార్యక్రమంలో జెవివి నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోవిలంపాడు పల్లెనిద్ర కార్యక్రమంలో సిఐ భీమా నాయక్

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 28**

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆదివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి గ్రామస్తులతో మమేకమై పలు విషయాలను చర్చించారు ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించా రాత్రులు ఇంటి తాళాలు వేసేటప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు ఆరుబయట నిద్రించకూడదని తద్వారా దొంగతనాలను నివారించవచ్చని వివరించారు అలాగే శుభకార్యాల్లో పాల్గొనేటప్పుడు బంగారు ఆభరణాలు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు సైబర్ నేరాల విషయంలో కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు గ్రామంలో నేరాల నివారణ, మహిళల భద్రత పై అవగాహన కల్పించారు ప్రజలందరూ శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని, అదేవిధంగా గ్రామాలలో గంజాయి అమ్ముతున్న సేవించేవారు ఎవరైనా ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు అనుమానస్పదంగా కనిపించే వ్యక్తులపై వెంటనే సమాచారం అందించాలని ప్రజలను కోరారు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు



దూరంగా ఉండాలన్నారు చిన్న చిన్న విషయాలకు ఆవేశాలకు లోను కాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు కార్యక్రమంలో గ్రామస్తులు షేక్ రజ్జాబ్ బాషా, ఆమడసాని కేశవరెడ్డి, దొనపాటి మోహన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామికి ఆదివారం ఆదాయం రూ.1,64,936/-

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 28**

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామికి ఆదివారం ఆదాయం రూ.1,64,936 లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.64,590 లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.22,310 లు , శాశ్వత అన్నదానమునకు ఆదాయం రూ.50,456 లు పంచామృత అభిషేకమునకు రూ.27,580 లు వచ్చినట్లు తెలిపారు.

## నిరుపయోగంగా చెత్త వాహనం



**కొనకనమిట్ల పెన్ పవర్ జూలై 28**

మండలంలోని నాగంపల్లి గ్రామంలో చెత్త సేకరణ కోస గత ప్రభుత్వ కాలంలో అందజేసిన చెత్త వాహనం ప్రస్తుతం వినియోగంలో లేకుండా ఓ మూలలో నిరుపయోగంగా పడివుంది.చెట్ల మధ్య పడి చుట్టూ చెత్త పేరుకుపోయిన ఈ వాహనాన్ని చూడగానే గ్రామ పారిశుధ్య పరిస్థితిపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.లక్షల రూపాయలు ఖర్చు చేసి గత ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేసిన ఈ వాహనం తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సక్రమంగా సేకరించేందుకు ప్రత్యేకంగా రూపొందించినప్పటికి దీనిని పరిపూర్ణంగా వినియోగించకపోవడం గ్రామస్థుల అసంతృప్తికి దారితీస్తోంది.ముఖ్యంగా వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజారోగ్య పరిరక్షణకు,గ్రామ శుభ్రత మెరుగుపర్చేందుకు చెత్త సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ వాహనాన్ని తక్షణం వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామ పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం అందించిన వాహనాలను నిరుపయోగంగా వదిలేయకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించాల్సిన అవసరం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఇద్దరు విద్యార్థులను దత్తతు తీసుకున్న ఎంఈఓ రాజశేఖర్ రెడ్డి



**త్రిపురాంతకం పెన్ పవర్ జులై 28**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రారంభించిన పి -4 పథకంలో భాగంగా నిరుపేదలను,అనాధ పిల్లలను దత్తతు తీసుకోవడం ద్వారా పేదరిక నిర్మూలన సాధించవచ్చుననే భాగంగా మండల కేంద్రంలోని కేజిబివి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న తల్లిదండ్రులు లేని అనాధలైన కావ్య భాయి 6 వ తరగతి , మానస బాయి 7వ తరగతి అనే ఇద్దరు విద్యార్థులను మండల ఎంఈఓ - 2 తెలుకుట్ల రాజశేఖర్ రెడ్డి సోమవారం దత్తతు తీసుకున్నారు. వీరూ గణపవరం పంచాయితీలోని సుగాలి తండాకు చెందిన గిరిజన విద్యార్థులు.ఈ సందర్భంగా ఎం ఈ ఓ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ లో ఈ ఇద్దరు విద్యార్థులు తమ భవిష్యత్ ను తీర్చి దిద్దుకొనేందుకు అవసరమైన తగిన ప్రోత్సాహన్ని అందిస్తామన్నారు.అనంతరం విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు,సబ్బులు,షాంపులు, పండ్లను అయన వారికి అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వసుమతి దేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠశాల భవనం నిర్మించాలి

**మున్సిపల్ కార్యాలయం ముట్టడించిన విద్యార్థులు తల్లిదండ్రులు**







**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 28**

మార్కాపురం పట్టణ పరిధిలోని సుందరయ్య కాలనీ లోని పాఠశాల భవనం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. సుమారు 70 మంది విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి పాఠశాల భవనం నిర్మించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మున్సిపల్ కార్యాలయం ధర్నాకు దిగారు. ఇప్పటికైనా అయినా అధికారులు స్పందించి భవనం నిర్మించాలని కోరారు.

# అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు నాయుడు నెంబర్ 1



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 28**

అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెంబర్ 1 అని వైసీపీ పార్టీ మండల అధ్యక్షుడు అనుమోలు లక్ష్మి నరసింహ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు ఆదివారం పోలినేని చెరువు గ్రామంలో చంద్రబాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి కి తిరిగి చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక కూటమి ప్రభుత్వ హామీలు వారి వైఫల్యాలను క్యూఆర్ కోడ్ తో ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు గుత్తా గోపి,యళ్ళ శివకుమార్ రెడ్డి,ఇరపని అంజయ్య, ఇరుపని చిన్న, పొట్టేళ్ల కిష్టయ్య,టెంకం కొండలరావు, ప్రగడ శ్రీను మరియు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 28**

సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా ప్రీ మ్యారిటల్ కౌన్సెలింగ్ సెంటర్ కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో వివాహం చేసుకోబోయే జంటలకు వివాహం తర్వాత ఎదుర్కోబోయే పరిస్థితుల గురించి,ఆర్థిక విషయాల గురించి, ఒకరినొకరు అర్థం చేసుకునే అంశాల గురించి వైవాహిక జీవితంలో ఎదుర్కోవాల్సిన సమస్యలు వాటికి పరిష్కారాలు, పిల్లల పెంపకం వంటి అంశాలను గురించి చర్చించి ఏక అభిప్రాయానికి వచ్చే విధంగా చెయ్యటం కౌన్సిల్ లక్ష్యం అని మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ సువర్ణ పేర్కొన్నారు. దీనివల్ల వివాహం అయినా తరువాత వచ్చే ఇబ్బందులను సులభం గా పరిష్కరిచుకోవచ్చుని, విడాకులు తీసుకొనే జంటల సంఖ్యను తగ్గించ్చవచ్చుని, సంతోషకరమైన కుటుంబ వ్యవస్థ ఏర్పడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ సువర్ణ, డిఆర్ఓ చిన ఓబులేసు, ఇతర అధికారులు, సఖీ అడ్మిన్ జ్యోతి సుప్రియ, పిఎఫ్ఓ గౌతమీ, లాయర్ స్పందన, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.




# ఊరూరా జోరుగా సుపరిపాలనలో తొలి అడుగు

## కూటమిపాలనలో ప్రగతిబాటలో రాష్ట్ర పయనం.

## అభివృద్ధి కరపత్రాలు పంపిణీచేసిన నాయకులు నరేష్.





**ఉలవపాడు, పెన్ పవర్, జూలై 28**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఊరూరా జోరుగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తూ ఉండటంతో టీడీపీ నాయకులు ఉత్సాహంగా ఇంటింటికీ తిరుగుతూ కూటమి అభివృద్ధి పనులను గడప గడపలో వివరిస్తున్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా, ఏడాది కాలంలో చేసిన అభివృద్ధిని, మునుముందు చేయబోయే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ప్రజా గడపకు చేరాలనే లక్ష్యంతో సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో ఓ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి , ఇది అమలు దిశగా ఆదేశాలు ఇచ్చారు. దీనితో కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచనల; మేరకు ఉలవపాడు మండలంలోని వీరేపల్లి పంచాయితీలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లక్కంరాజు నరేష్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం సోమవారం జరిగినది. తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు కూటమి అభివృద్ధి కరపత్రాలను; ఇంటింటికి అందజేస్తూ, ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఏం చేస్తారో అనే అంశాలను కూడా ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల సమస్యలు అడిగి తెలుసుకుని, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకొని, సమస్యలు ఉన్నట్లయితే వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులతో మాట్లాడి సంక్షేమ పథకాలు, పింఛన్లు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి బాటలో పయనిస్తోందని వారికి తెలిపారు. ఏడాది పాలనలో వృద్ధులకు పింఛన్ రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం, దీపం, మెగా డీఎస్సీ వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశారని,; రైతులకు పెట్టుబడి సాయం చేసి అండగా నిలవాలని 'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు కసరత్తు పూర్తయిందని,;ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి సన్నాహాలు చేస్తున్నారని టీడీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ నీటి సంఘం ప్రెసిడెంట్; పొట్టేళ్ల వెంకటస్వామి, సొసైటీ డైరెక్టర్ కాకర్లపూడి శ్రీనివాసరాజు, కాకర్లపూడి హరిప్రసాద్, నీటివసంఘం డైరెక్టర్ ఎండ్లూరి సురేంద్ర, నీటి సంఘం ఉపాధ్యక్షులు గొల్లపూడి నారాయణ, పొట్టేళ్ల



రవీంద్ర, మల్లారపు జైరాములు, కోరేం సురేష్, పొట్టేళ్ల సుబ్రమణ్యం, గుండెమడుగుల లతానియేలు, మర్లపాటి సామేలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమం అందిస్తున్న కూటమి ప్రభుత్వం

**ఇచ్చిన హామీలు నెరవేర్చటం కూటమి ప్రభుత్వ లక్ష్యం.**

**సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు**

**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**









**గిద్దలూరు పెన్ పవర్ జులై 28**

రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలుతో అన్నీ వర్గాల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని మహిళలకు, ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణి చేశారు.. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నవ రత్నాల పేరుతో ప్రజల నడ్డి విరిచాడని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం, లక్ష్యంగా పాలన సాగిస్తుంటే, కళ్ళు ఉండి చూడలేని వైసీపీ పాలకులు విమర్శించటం సిగ్గు చేటు అన్నారు. గత ఐదేళ్ళ పాలనా కాలమంతా బటన్ నొక్కటం తప్ప రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. అప్పటి స్కీం లన్ని స్కామ్ లేనని పేర్కొన్నారు. నాడు ఎంత మంది చదువు కునే పిల్లలు ఉంటే అమ్మ వడి ఇస్తామని చెప్పి అధికారం చేజిక్కించు కున్న తరువాత ఒక్కరికి మాత్రమే అమ్మఒడి ఇచ్చారని , అది కూడా అరకొరవే నన్నారు, బటన్ నొక్కుడే కానీ ఖాతాల్లో జమ ఐనదాఖలాలు లేవని విమర్శించారు. విష మద్యాన్ని అమ్మి సామాన్యుల ప్రాణాలతో చెలగాటం ఆడాడని , నాసిరకం మద్యం అమ్మించటంతో ఎంతో మంది అనారోగ్యం పాలుకాగా ఎందరో మృత్యువాత పడ్డారన్నారు . ఇందులో వేల కోట్ల కుంభకోణం జరిగిందని, పలువురు జైళ్ల పాలయ్యారని ఘాటైన విమర్శ చేశారు, ఆఖరికి ఆడుకుందాం ఆంధ్రలో లో కూడా భారి కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పిల్లలు ఆడుకునే ఆటవస్తువులలో కూడా దోచుకున్నారని ఎద్దేవాచేశారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం పథకాలను అమలు చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, %జుఖ్బు% వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, డైరెక్టర్లు వినుకొండ చిన్న, బాదుల్ల, కో ఆప్షన్ మెంబర్ పఠాన్ సయ్యద్ ఖాన్, శీలం కృష్ణమూర్తి, సయ్యద్ బాషా, మండ్ల రంగనాయకులు, ఆరిగేల వీరనారాయణ, సూరె మహేష్, అశోక్ నాయక్, రెక్కల లక్ష్మి నారాయణ రెడ్డి, బత్తుల శ్రీను, కొమ్మునూరు సర్పంచ్ కర్ణాటి రామసుబ్బారెడ్డి, పసుపుల మల్లీశ్వరయ్య, మండల నాయకులు నంది శ్రీను, చెన్నబోయిన రామకృష్ణ, దప్పిలి శ్రీనివాసరెడ్డి, నారాయణ రెడ్డి, మంద రంగస్వామి, మరియు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

**ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి అపూర్వ స్వాగతం.**

సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు ముండ్లపాడు లో ఎమ్మెల్యే అశోకరెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. భాజభజంత్రీల ల మోతలమధ్య గజమాలలతో పులా వర్షం కురిపిస్తూ దుశ్శాలువా లతో మహిళలు మంగళ హారతులు ఇస్తూ స్వాగతం పలికారు కొందరు మహిళలు బూడిద గుమ్మడి కాయల్తో దిష్టి తీశారు. పెద్దఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు. ఇంటింటికి వెళ్లి సుపరిపాలన గూర్చి వివారిస్తున్నప్పుడు అశోక్ కు వీరతిలకం దిద్దారు. గ్రామంలో మొదట ఆంజనేయ స్వామి ఆలయంలో అశోక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, వేదపండితులు వేదాఆశీస్సులు అందజేశారు. అశోక్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలు మిన్ను ముట్టాయి.

# సిఎస్పురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు**



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 28**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎస్సీ పాలెం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి పేద కుటుంబాన్ని సంపన్న కుటుంబంగా మార్చే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు తల్లికి వందనం, దీపం పథకం ద్వారా సిలిండర్ గ్యాస్, పింఛన్లు, వివిధ పథకాలు వస్తున్న ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం ఏడాది పాలనలో తీసుకువచ్చిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకం ఫలాలు అందజేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఏమైనా సమస్యలు ఉంటే తెలియపరచాలని అన్నారు ప్రజలందరికి అభివృద్ధి పాలన, సంక్షేమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్ సి మాలకొండయ్య, అట్లూరి రామకృష్ణంరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట చిన్న, క్లస్టర్ ఇన్చార్జి వెంకట కొండయ్య, యూనిట్ ఇన్చార్జి లు బత్తుల వెంకటాద్రి, చావా చంద్రశేఖర్ , దనెంకుల నాగరాజు, బలబద్ర రవి, బలబద్ర శ్రీను, చింతం నాగభూషణం, కోటగిరి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

**పీసీపల్లి పెన్ పవర్ జూలై 28**

నేడు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో హనుమంతరావు తెలిపారు. ఈ సమావేశానికి జెడ్పీటీ, ఎంపీటీసీలు, సర్పంచ్ లు , కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలన్నారు. అలాగే అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖపరమైన సమగ్ర సమాచారంతో హాజరు కావాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలన్నారు.

# స్మార్ట్ మీటర్ల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

## ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్

**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జూలై 28**

విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అదానీకి అప్పగించే కుట్ర చేస్తుందని, ఈ ప్రయత్నాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కాకపోతే ప్రజా క్షేత్రంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ విధానాలకు నిరసనగా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బి.ఆర్ గౌస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి సోమవారం విద్యుత్ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హయాంలో చేసుకున్న సెకి ఒప్పందాన్ని రద్దుచేసి, స్మార్ట్ మీటర్ల విధానాన్ని అడ్డుకుంటామని, అదేవిధంగా గత ప్రభుత్వంలో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, నేడు పాత ఒప్పందాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రౌఫ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఉంగరాల




శ్రీనివాసరావు, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియన్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ సుభాన్, గుత్తి రాజు, షేక్ ఇమామ్, కరీం బాషా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కొండేపి సీఐ సోమశేఖర్

### పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల తనిఖీ -పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి

### నేర నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలి








**పొన్నలూరు పెన్ పవర్ జూలై 28**

స్థానిక పొన్నలూరు పోలీస్ స్టేషన్ స్థితిగతులు, సిబ్బంది పని తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి పొన్నలూరు పియస్ ను కొండేపి సీఐ సోమశేఖర్ సందర్శించారు. పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని,గదులను, రిసెప్షన్ కౌంటర్, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నారని ఇలానే కొనసాగించాలన్నారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు, పట్టుబడిన ద్విచక్ర వాహనాలు ఇతర వస్తువులు తనిఖీ చేసి వాటిని త్వరగా డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు సలహాలు చేసారు. పోలీస్ స్టేషన్ లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని వాటిని త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారి నుండి ఫిర్యాదులు స్వీకరించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా నడుచుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు పై వెంటనే త్వరితగతిన స్పందించి, ప్రాథమిక విచారణను వేగంగా నిర్వహించి బాధితులకు భరోసా కల్పించాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో ఎలాంటి జాప్యం ఉండవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు,వారి విధుల వంటి వాటిపై ఆరాతీశారు. రాత్రి వేళల్లో పోలీసులు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, గస్తీ విధులు పటిష్టంగా నిర్వర్తించి నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. బీట్లు తిరిగే సమయంలో హిస్టరీ షీట్లు కలిగిన వారిని చెక్ చేయాలని, వారి కదలికలపై నిఘా పెట్టాలని, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్నారు. స్టేషన్లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై కె అనూక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 96 ఫిర్యాదులు

### - వెంటనే స్పందనకు ఎస్పీ ఆదేశం







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూలై 28**

పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ పాల్గొని, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 96 ఫిర్యాదులు అందగా, అవి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం తదితర అంశాలకు సంబంధించినవిగా ఉన్నట్లు తెలియజేశారు. ప్రతి ఫిర్యాదుపై పూర్తి శ్రద్ధతో స్పందించాలని, తక్షణ చర్యలు తీసుకొని నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిందిగా పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమనికి వచ్చిన ప్రజలకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



**పీసీపల్లి పెన్ పవర్ జూలై 28**

పేకాట శిబిరం పై దాడులు నిర్వహించి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి దగ్గర నుంచి 5,150 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నేరేడు పల్లి గ్రామ శివారులో పేకాట జరుగుతున్నట్లు సమాచారం అందడంతో తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు చెప్పారు. ఈ దాడి లో పేకాట ఆడుతున్న ఆరుగురుని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మార్కాపురం హెచ్ఎంకి నోటీసులు



**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 28**

మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హెచ్ఎం శ్రీదేవి కి ఆర్.జె.డి నోటీసులు అందజేశారు. మధ్యాహ్న భోజనం పథకంలో జరిగిన అవకతవకలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి కి 150 గ్రాముల బియ్యం ఇవ్వాలి. 1,000 మంది విద్యార్థులు ఉంటే 500 గుడ్లు ఇస్తున్నారని ఫిర్యాదు మేరకు నోటీసులు అందజేశారు. బియ్యం గుడ్లు బయట అమ్ముతున్నట్లు హెచ్ఎం పై ఫిర్యాదు రావడంతో సబ్ కలెక్టర్, విద్యాశాఖ అధికారులు ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు

**బల్లికురవ పెన్ పవర్ జులై 28**

నేడు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) ఉదయం 10:00గం!లకు కోరేశపాడు మండలం తిమ్మన్నపాలెం గ్రామం నందు జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని బాల, బాలికలకు ఉచిత సైకిళ్ళు పంపిణీ కార్యక్రమం లో పాల్గొనేదరు అని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నేతలు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.



## అర్జీల పరిష్కారంలో ప్రజల విశ్వాసాన్ని పొందాలి

### - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 28**

తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలపై, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తోపాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఎస్డిసీలు వర కుమార్, శ్రీధర్ రెడ్డి, జాన్సన్, పార్థసారధి, కుమార్ లు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలకు పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి అర్జీదారులుబ




సంతృప్తి చెందేలా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివాహానికి ముందు ఎదుర్కొనే సవాళ్లు, ఇతర సంబంధిత విషయాలపై మార్గదర్శకత్వం పొందేలా ఏర్పాటుచేసిన ప్రీ-మెరిటల్ కౌన్సెలింగ్ కేంద్రాల సేవలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఐసిడిఎస్ పిడి సువర్ణ, తదితర అధికారులతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలకు చర్యలు

### - జిల్లా ఇంచార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ





**మచిలీపట్నం (పెన్ పవర్ ) జూలై 28:**

మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం అమలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అధ్యక్షతన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎం ఎం ఎస్ వై) పథక జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మత్స్య, వ్యవసాయ, నీటిపారుదల, డి ఆర్ డి ఏ, గిరిజన, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో పీఎం ఎం ఎస్ వై పథక పురోగతిపై సమీక్షించారు. సమావేశంలో పీఎం ఎం ఎస్ వై పథకంలోని వివిధ పథకాలకు సంబంధించిన 83 మంది లబ్ధిదారుల దరఖాస్తులను కమిటీ ఆమోదించింది. దీనితో పాటు సముద్ర తాబేళ్ల సంరక్షణకు సంబంధించిన 62 మెకనైజ్డ్ పడవలకు సంబంధించి 13 టర్టిల్ ఎక్స్ క్లూడర్ డివైస్ దరఖాస్తులను కమిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో మత్స్య శాఖ అధికారి నాగరాజ, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడి మణిదర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు , కులమతాల కు అతీతంగా సంక్షేమం అందిస్తున్న కూటమి ప్రభుత్వం

### ఇచ్చిన హామీలు నెరవేర్చటం కూటమి ప్రభుత్వ లక్ష్యం.

### సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో అన్నీ వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు -గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ జులై 28**

రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలుతో అన్నీ వర్గాల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని మహిళలకు, ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణి చేశారు.. అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నవ రత్నాల పేరుతో ప్రజల నడ్డి విరిచాడని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం, లక్ష్యంగా పాలన సాగిస్తుంటే, కళ్ళు ఉండి చూడలేని వైసీపీ పాలకులు విమర్శించటం సిగ్గు చేటు అన్నారు. గత ఐదేళ్ళ పాలనా కాలమంతా బటన్ నొక్కటం తప్ప రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. అప్పటి స్కీం లన్ని స్కామ్ లేనని పేర్కొన్నారు. నాడు ఎంత మంది చదువు కునే పిల్లలు ఉంటే అమ్మ వడి ఇస్తామని చెప్పి అధికారం చేజిక్కించు కున్న తరువాత ఒక్కరికి మాత్రమే అమ్మఒడి ఇచ్చారని , అది కూడా అరకొరవే నన్నారు, బటన్ నొక్కుడే కానీ ఖాతాల్లో జమ ఐనదాఖలాలు లేవని విమర్శించారు. విష మద్యాన్ని అమ్మి సామాన్యుల ప్రాణాలతో చెలగాటం ఆడాడని , నాసిరకం మద్యం అమ్మించటంతో ఎంతో మంది అనారోగ్యం పాలుకాగా ఎందరో మృత్యువాత పడ్డారన్నారు . ఇందులో వేల కోట్ల కుంభకోణం జరిగిందని, పలువురు జైళ్ల పాలయ్యారని ఘాటైన విమర్శ చేశారు, ఆఖరికి ఆడుకుందాం ఆంధ్రలో లో కూడా భారి కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పిల్లలు ఆదుకునే ఆటవస్తువులలో కూడా దోచుకున్నారని ఎద్దేవాచేశారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం పథకాలను అమలు చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, %జుఖ్తు% వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, డైరెక్టర్లు వినుకొండ చిన్న, బాదుల్ల, కో ఆప్షన్ మెంబర్ పఠాన్ సయ్యద్ ఖాన్, శీలం కృష్ణమూర్తి, సయ్యద్ బాషా, మండ్ల రంగనాయకులు, ఆరిగేల వీరనారాయణ, సూరె మహేష్, అశోక్ నాయక్, రెక్కల లక్ష్మి నారాయణ రెడ్డి, బత్తుల శ్రీను, కొమ్మునూరు సర్పంచ్ కర్ణాటి రామసుబ్బారెడ్డి, పసుపుల మల్లీశ్వరయ్య, మండల నాయకులు నంది శ్రీను, చెన్నబోయిన రామకృష్ణ, దప్పిలి శ్రీనివాసరెడ్డి, నారాయణ రెడ్డి, మంద రంగస్వామి, మరియు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు..

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు











**వలేటివారిపాలెం పెన్ పవర్, జూలై 28:**
కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలో సోమవారం ఉదయం జరిగిన సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ సంవత్సరకాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.వైసిపి ఐదేళ్ల పాలల్లో జనని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అందించామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని పెన్షన్ 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పెన్షన్ 4 వేలకు పెంచారని, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం అందించామని మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తున్నామని త్వరలో రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు జమ చేస్తామని తెలియజేశారు.గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినచొ వాటి సత్వర పరిష్కారాన్ని కృషి చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, వలేటి నరసింహం, గ్రామ సర్పంచ్ సాధు సుమలత, ఎంపీటీసీ నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు, వలేటి మధు, కాకుమాని మాల్యాద్రి, గుత్తా మహేశ్వరరావు, గుత్తా కొండయ్య, తిరుపతి స్వామి, కొంకా రమేష్, మన్నం మధు,, పరిటాల శివ, గుత్తా అచ్యుత్, గుత్తా మధు యలమద మహేష్, సాధు చెన్నకేశవులు , చెరువుపల్లి సాంబయ్య, నవులూరి రాజా రమేష్, ప్రగడ శ్రీనివాసులు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం కాకుమాని అశోక్, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం





**కందుకూరు పెన్ పవర్, జూలై 28**
కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పట్టణంలోని 6వ వార్డులో సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో భాగంగా పార్టీ నేతలు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ తొలి సంవత్సరంలో కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు షేక్ మున్నా, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సలీం,వార్డు ప్రధాన కార్యదర్శి జంగాల మాలాద్రి, రమేష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మాటలు ప్రజలు ఇక నమ్మరు





**ఉలవపాడు పెన్ పవర్, జూలై 28**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాటలు ప్రజలకు నమ్మరని వైసీపీ నాయకులు అన్నారు.మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు ఉలవపాడు మండలంలోని రామాయపట్నం పంచాయతీ పరిధిలో రెడ్డిపాలెం నందు బాబుషూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు చేసిన మోసపూరిత హామీలు ఏదైతే ఇచ్చారో క్యూఆర్ కోడ్ తో వివరిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి తెలియ చేశారు. గత ప్రభుత్వ హాయంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న పథకాలు రెండింటిని మధ్య గల తేడా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ తోట మల్లికార్జున, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మద్దసాని నవీన్ కుమార్, నియోజకవర్గ ఎంప్లాయిస్ పెన్షనర్ల అధ్యక్షులు మర్లపాటి ఆదాం ,ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మండల వైస్–ఎంపీపీ సయ్యద్ ఫజల్, స్థానిక ఎంపీటీసీ గొల్లమూరి శ్రీహరి, మాజీ జడ్పిటిసి కోటు కోటిలింగం ,మాజీ సి హెచ్ సి బోర్డ్ సభ్యులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, సయ్యద్ దస్తగిరి , సన్నిబోయిన సుధాకర్ జంపని అనురాధ, ఆవుల చిన్న సోమయ్య, జమ్మూ మాదవ ,గొల్లమూరి వెంకటేశ్వర్లు, పులుగు శ్రీనివాసులు, ధోని మల్లికార్జున ,గొల్లమూరి జగదీష్ కుమార్, దన్యాసి కోటేశ్వరరావు ,జమ్మ మనోజ్, నరాల కోటయ్య ,రాసాని మునిశేఖర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తాటి రెడ్డి పల్లి ,పోసుపల్లి గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ

## ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచిన టిడిపి నేతలు కార్యకర్తలు



**కొమరోలు పెన్ పవర్ జూలై 28.**
తొలి ఏడాది పరిపాలనను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం విడుదల చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను సోమవారం కొమరోలు మండలం కొమరోలు పంచాయతీలోని తాతిరెడ్డి పల్లి గ్రామంలో, రెడ్డిచెర్ల పంచాయతీలోని పోసుపల్లి గ్రామంలో టిడిపి నేతలు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో ,కొమరోలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సహకార సంఘం చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు మల్లికార్జున్ రెడ్డి ,కొమరోలు వార్డ్ మెంబర్ షేక్ సుభాని తదితర నేతలు కార్యకర్తలు గ్రామాలలో గత వారం రోజులుగా విస్తృతంగా పర్యటిస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం కొమరోలు మండలంలోని తాతిరెడ్డి పల్లె, పోసుపల్లి గ్రామాలలో టిడిపి నేతలు కార్యకర్తలు పర్యటించి ఇంటింటికి కరపత్రాలు పంచిపెట్టారు. ఆ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తొలి ఏడాదిపాలను దిగ్విజయంగా ముగించుకుని రెండవ సంవత్సరంలో అడుగు పెట్టిందని వారు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని వారు ప్రజలకు వివరించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటిని దశలవారీగా అమలు చేస్తూ ,ప్రజలకు మెరుగైన సేవలు, సౌకర్యాలు కల్పిస్తున్నారని వారు వివరించారు. కూటమి ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడంతో నేతలు కార్యకర్తలు హర్ష వ్యక్తం చేశారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పట్టణ తెలుగుదేశం పార్టీ యువ నేతలు బిన్నీ భాష, షాను, నాయబ్ రసూల్ ,కరీముల్లా, ఖాజావలి, భాష తో పాటు తాతిరెడ్డి పల్లె పోసుపల్లి గ్రామాలకు చెందిన కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో త్వరలో కెనరా బ్యాంకు ఏటీఎం ప్రారంభం




**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 28**
కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల లో త్వరలో కెనరా బ్యాంకు ఏటీఎం సేవలు ప్రారంభం అవుతాయి.కావున చుట్టూ పక్కల గ్రామ ప్రజలు డబ్బులు జమచేసుకోవచ్చును మరియు తీసుకోవచ్చునని కెనరా బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు.కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# 95 పైబడిన చెక్కు చెదరని స్టీల్ రోడ్డు వంతెన

## 1935 బ్రిటీష్ వారు నిర్మించిన వంతెన

**గిద్దలూరు పెన్ పవర్ జులై 28**
గిద్దలూరు –నంద్యాల ఘాట్ రోడ్డులో నాటి బ్రిటీష్ దొరలు రోడ్డు మార్గం ఏర్పాటు చేస్తూ నల్లమల అటవీ లో సగిలేరు వాగు పై 1935లో ఈ వంతెన అవసరం ఏర్పడింది . దాంతో బ్రిటీష్ దొరలు స్టీల్ తో వంతెన నిర్మాణ చేశారు. ఈ వంతెన నాటి ఇంజినీర్ల ప్రతిభకు తార్కాణంగా నేటికి చెక్కు చెదరక ఎలాంటి తుప్పు లేకుండా నేటికి స్థిరంగా ఉంది . నాటి ఇంజనీర్ల , అప్పటి కార్మికుల ప్రతిభ స్పష్టంగా కనిపిస్తోంది. నాటి నిర్మాణాలు ఎంత పతిష్టంగా ఉంటాయో ఈ వంతెనను చూస్తే అర్థం అవుతుంది.. నాడు బ్రిటిష్ దొరలు మచిలీపట్నం– గోవా ల మధ్య రైల్వే మార్గం నిర్మించారు అప్పట్లో బోగదా వద్ద పెద్ద లోయను అధిగమించేందుకు రెండు కొండల మధ్య షుమారు 300 అడుగుల ఎత్తులో కేవలం రెండు మూడు పిల్లర్లతో వంతెనకు లోయకు మధ్య ఎలాంటి ఆధారం లేకుండా స్టీల్ వంతెన నిర్మాణం చేశారు . దానికి బ్రిటన్ నుంచే స్టీల్ తో వంతెన తయారు చేయించి ఇక్కడి కార్మికులతో వంతెనను పైకెత్తి బిగించారు. అదేసమయాలోనే ఈరోడ్డు వంతెన నిర్మాణం చేసిఉంటారని తెలుస్తుంది. ఆ దొరభావి వంతెన నిర్మాణానికి రోడ్డు వంతెన నిర్మాణానికి కొంత పోలికలున్నాయి. లోయ పై నిర్మించిన దొరభావి వంతెనను డబ్లింగ్ తరువాత తొలగించారు. కానీ రోడ్డు మార్గం రెండులైన్లు వేసినప్పటికి ఈరోడ్డు వంతెనను మాత్రం తొలగిచక దాని కొనసాగిస్తూ రోడ్డు మార్గాన్ని నిర్మించారు . దాదాపుగా 120 ఏండ్ల పైబడి ఈ స్టీల్ వంతెన నేటికి సేవలందిస్తూనే ఉంది. ఇది నాటి పాలకుల, ఇంజనీర్ల , నాటి కె కార్మికుల శ్రమకు నిదర్శనంగా నిలిచిఉంది. కానీ ప్రస్తుతం దాని గోడలు బీటలు





వారాయి కొంత ప్రమాదకరంగా ఉంది . ఈవంతెన పై నుండి నిత్యం






వేలాది చిన్న పెద్ద వాహనాలు ప్రయాణిస్తుంటాయి. చీమకుర్తి నుంచి గ్రానైట్ బండలు, సిమెంట్ భారీ వాహన్నాలు వెళ్తుంటాయి. అయిన వంతెన భరిస్తూనే సేవలు అందిస్తుంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ప్లాస్టిక్ సంచులు నిషేదం తగ్గేది లేదు

## -కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, జులై.28**

ప్రజలందరూ ప్రజారోగ్యానికి భంగం కల్గించే ప్లాస్టిక్ సంచులను వినియోగించకుండ, ప్రత్యామ్నాయ సంచులను వినియోగించాలి. మిషన్ గ్రీన్ గుంటూరులో భాగంగా నగరంలో దశలవారీగా 5 లక్షల మొక్కలు నాటుతున్నాం. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం కూడా నిషేదించి స్వచ్ఛ నగరాన్ని సాధించడంలో ప్రజల భాగస్వామ్యం కూడా ప్రధానం. ఆగస్ట్ 1 నుండి నగరంలో ప్రత్యేక బృందాలు రైడ్స్ చేసి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గుర్తిస్తే భారీ అపరాధ రుసుం విధిస్తారు. ఇప్పటికే గత 3 నెలల నుండి నిషేదంపై వివిధ రూపాల్లో అవగాహన కల్గించాము. మంగళవారం (29వ తేదీ) సాయంత్రం 4 గంటలకు హోటల్స్, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్స్ నిర్వహకులతో, 5 గంటలకు ప్లాస్టిక్ సంచుల ఉత్పత్తిదారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో నిషేధం అమలుపై సమావేశం ఏర్పాటు చేశాము.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# అలసత్వానికి తావులేదు కలెక్టర్

### - ప్రజా సమస్యలపై స్పందించకుంటే అధికారులపై చర్యలు : కలెక్టర్ మురళి
### - పీజీఆర్ఎస్‌లో వచ్చే వినతులు - వెంటనే పరిష్కరించాలి
### - రాష్ట్రస్థాయి సర్వేలో బాపట్ల 19వ స్థానం కలెక్టర్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 28**

జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం అలసత్వం చూపినా సహించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి స్పష్టంగా హెచ్చరించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు నేరుగా స్వీకరించారు. అధికారులు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిపత్రాన్ని తక్షణమే పరిష్కరించేలా పూర్తి బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా మొత్తం 200 వినతులు అందగా, పలు సమస్యలకు తన సమక్షంలోనే పరిష్కార సూచనలు ఇచ్చారు. మిగిలిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారానికి సంబంధించిన విషయాలను రాష్ట్రానికి నివేదించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సమీక్షలో బాపట్ల జిల్లా 19వ స్థానంలో నిలవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఇది జిల్లా అధికారుల పనితీరుకు ప్రతిబింబమని వ్యాఖ్యానించారు. ఇకపై ప్రజలతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే సమీక్షలో జిల్లా స్థానం మెరుగుపడకపోతే, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏ ఒక్క అధికారిని కూడా ఉపేక్షించబోమని, తగిన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, ఆర్డిఓ గ్లోరియ, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్ పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

## పాస్‌పోర్ట్ దరఖాస్తుల విచారణ సేవల్లో రాష్ట్రంలో తృతీయ స్థానంలో నిలిచిన కృష్ణా జిల్లా పోలీసులు



**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 28**

జూలై 2024 నుండి జూన్ 2025 మధ్యకాలంలో 30వేల వరకు పాస్‌పోర్ట్ దరఖాస్తులను విచారణ పూర్తి చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్టం లో తృతీయ స్థానాన్ని సాధించిన కృష్ణాజిల్లా పోలీస్ ను రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఐపీఎస్ అభినందించారు. ఈరోజు ఈ ప్రశంస పత్రాన్ని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, ఐపీఎస్., స్పెషల్ బ్రాంచ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు కి అందజేసి, అభినందనలు తెలియజేసి ఇప్పుడు తృతీయ స్థానం సాధించామని, మరింత అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తూ మొదటి స్థానంలో నిలవడానికి కృషి చేయాలని తెలిపారు.

## విద్యార్థులకు బోధనలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### - తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్



**పెన్ పవర్ కారంపూడి జులై 28**

విద్యార్థులకు బోధనలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కారంపూడి తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. కారంపూడి మండలంలోని మోడల్ స్కూల్ ను తాసిల్దార్ సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలోని సౌకర్యాలు, విద్యార్థుల హాజరు, బోధన, ఇతర నిర్వహణాంశాలను పరిశీలించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు సరైన బోధన అందించకపోవడంతో వారిపై తాహసిల్దార్ అసహనం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల వసతులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందిస్తూ మోడల్ గా నిలవాలని ఆయన అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అసభ్యకరంగా ప్రవర్తిస్తే.. వెంటనే తాసిల్దార్ కార్యాలయానికి తెలియజేయాలని విద్యార్థుల్ని ఆయన కోరారు. ఈ ఎంఈఓ-2 రవి కుమార్, తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సీతారామయ్యకు ఏపీయూడబ్ల్యూజే నేతల పరామర్శ

**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 28:**

సీనియర్ జర్నలిస్ట్, మోపిదేవి ఆంధ్రజ్యోతి రిపోర్టర్, ఏపీయూడబ్ల్యూజే నాయకులు కందుల సీతారామయ్యను ఏపీయూడబ్ల్యూజే నాయకులు సోమవారం పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీతారామయ్యను వెంకటాపురంలోని ఆయన స్వగృహంలో కలిసిన నాయకులు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్టి శ్రీనివాసరావు, యూనియన్ జిల్లా నాయకులు నడకుదురు లీలా బ్రహ్మేంద్రచారి, అడపా సాయిబాబు, పైడిపాముల అశోక్ కుమార్, ఆకుల సుధీర్ కుమార్, షేక్ ఎజాజ్ అహ్మద్, ఎస్. లక్ష్మణబాబు, యూనియన్ సభ్యులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## సమస్యలు వెల్లబుచ్చుకున్న 60 మంది అర్జీ దారులు

### అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి -జిల్లా ఎస్పీ తుషార్ దూడి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 28**

అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటివేధింపులు,ఆస్తితగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 60 మంది అర్జీలను అందజేసినారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, చీరాల డిఎస్పి మోయిన్, రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్‌కు ఎంపికైన బిఆర్ కె పాఠశాల విద్యార్థి

**వేటపాలెం,పెన్ పవర్,జులై 28**

వేటపాలెం మండలం కొత్తపేటలోని బి.ఆర్.కే పాఠశాల క్రీడాకారులు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రథమస్థానం సాధించి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. చిన్నగంజాం మండలం కడవకుదురులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్లలో 10వ తరగతి విద్యార్థి గరికిన అనిల్ కుమార్ 600 మీటర్ల పరుగుపందెం, హైజంప్ పోటీలలో ప్రథమస్థానం సాధించాడు. దీంతో పాఠశాల సిబ్బంది శుభాభినందనలు తెలిపారు.



# అర్జీల పరిష్కారానికి తక్షణమే పరిష్కారం

## - కమిషనర్ పులి శ్రీనివాసులు

**పెన్ పవర్, గుంటూరు, జులై 28**

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు అందించే అర్జీల పరిష్కారంపై అధికారులు మీనమేషాలు లెక్కపెట్టవద్దని, చేయగలిగిన వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కారం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు విభాగాధిపతులకు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 28 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. అర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని కమిషనర్ అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా ఆర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. అలా వెళ్లిన విభాగ సూపరిండెంట్, సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అదనపు కమిషనర్ ని ఆదేశించారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై జిఎంసి పిఎంయు బృందం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా పట్టణ ప్రణాళిక విభాగం 18, ఇంజినీరింగ్ విభాగం 11, రెవెన్యూ విభాగం 6, ప్రజారోగ్య విభాగం 3, ఉపా సెల్ విభాగం 1, అకౌంట్స్ విభాగానికి సంబందించి 2 ఫిర్యాదులు మొత్తం 41 ఫిర్యాదులు అందాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఎంఓహెచ్(ఇంచార్జి)లు రామారావు, సోమశేఖర్, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.






# మీకోసంలో వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి

## జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు







**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 28:**

తమకు జరిగిన అన్యాయానికి న్యాయం కోసం సామాన్య ప్రజలు పోలీసు వారిని ఆశ్రయిస్తారని, సమస్యతో వచ్చిన ప్రజల యొక్క సమస్యలను సానుకూలంగా విని, చట్ట పరిధిలో విచారణ జరిపి, పూర్తిస్థాయి పరిష్కారం అందించేలా ప్రతి ఒక్క పోలీస్ అధికారి కృషి చేయాలని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు అన్నారు. ఈ రోజు జిల్లా నలుమూలల నుండి ప్రజలు వారి యొక్క సమస్యలను మీకోసం కార్యక్రమంలో అర్జీల రూపంలో సమర్పించడానికి రాగా, ఎస్పీ వారి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యపై విచారణ చేసి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు వారి సమస్యలను ధైర్యంగా తెలుపుకునే అవకాశం కల్పించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. మీకోసం కార్యక్రమానికి మొత్తం 38 ఫిర్యాదులు రాగా అందులో... వాడగొయ్యి నుండి పద్మా అనే వివాహిత వచ్చి తన అత్తింటి వారు, భర్త అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని రక్షణ కల్పించి న్యాయం చేయమని ఫిర్యాదు. తోట్లవల్లూరు నుండి బ్రహ్మాజీ అనే వ్యక్తి వచ్చి తన వ్యవసాయ భూమిని తన దగ్గర బంధువులు ఆక్రమించి కాజేయాలని చూస్తున్నారని, అడిగినందుకు తమపై శారీరక దాడికి పాల్పడుతున్నారని న్యాయం చేయమని ఫిర్యాదు. కూచిపూడి నుండి మురళి అనే యువకుడు వచ్చి తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలి కి తన స్నేహితుడు తన వద్ద నుండి కొంత డబ్బు తీసుకున్నాడని, సంవత్సరం గడిచినప్పటికీ ఉద్యోగం గూర్చి ఎలాంటి సమాచారం లేకపోగా అడిగినందుకు దుర్భాషలాడుతూ దూషిస్తున్నాడని న్యాయం చేయమని ఫిర్యాదు.

# సామూహిక సీమంతాలు





**వేటపాలెం,పెన్ పవర్,జూలై 28**

వేటపాలెం రోటరీ క్లబ్ఆధ్వర్యంలో స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో సామూహిక సీమంతాల కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడీపిఓ టీ. ఝాన్సీ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు వైద్యుల సలహాల మేరకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవడంతో పాటు ఐరన్ మాత్రలు, పౌష్ఠికాహారం తీసుకోవాలని, మానసిక ప్రశాంతతతో ఉండాలని, బాలింతలు ఆరు నెలల పాటు బిడ్డలకు తల్లిపాలు అందజేయాలని, పిల్లల ఎదుగుదలకు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పౌష్ఠికాహారం పెట్టాలని, మూడేళ్ళు దాటగానే అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చాలన్నారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకుని పండంటి బిడ్డలకు జన్మనివ్వాలని ఆకాంక్షించారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ ఏవీ. సురేష్ బాబు, సెక్రటరీ అక్కల చంద్రశేఖర్ రెడ్డి, బట్ట మోహనరావు, కె. శివరామకృష్ణ, ఊట్ల వెంకటేశ్వర్లు, పోలకం చంద్రశేఖర్, సభ్యులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ సజ్జా పుష్పవల్లి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# జగ్గాపురంలో వైసీపీకి షాక్

## *54 మంది జనసేనలోకి!*



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 28**

మండలంలోని జగ్గాపురం గ్రామానికి చెందిన 54 మంది వైఎస్సార్సీపీ కార్యకర్తలు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ నాయకత్వం పట్ల ఆకర్షితులై, జనసేన నాయకుల సేవాభావాన్ని చూసి పార్టీలో చేరుతున్నామని తెలిపారు. జనసేనతోనే గ్రామాల అభివృద్ధి, సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని తాము నమ్ముతున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు పవన్ కళ్యాణ్ పరిపాలనకు ఆకర్షితులవుతున్నారని, ఆయన గ్రామీణ వ్యవస్థలను బలపరుస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీలో చేరిన వారికి సంపూర్ణ మద్దతు, సముచిత గౌరవం లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.


**పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు**

తులసి రత్తయ్య, చౌడవరపు రామరావు, తెనాలి రాఘవరావు, తులసి జగన్మోహనరావు, తులసి సుబ్బారావు, తెనాలి సాంబాశివరావు, బత్తినేని వెంకటేశ్వర్లు, వేంగలశెట్టి అప్పారావు, భవిరిశెట్టి శ్రీహరినాథ్, పానకాల సుబ్బారావు, తులసి గోవర్ధనరావు, జెట్టి పవన్, బత్తినేని గోపి, తులసి లక్ష్మణనారాయణ, భవిరిశెట్టి సతయ్యనారాయణతో పాటు మరో 40 మంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చట్టాల త్రినాథ్, పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, మండల ఉపాధ్యక్షులు రామారావు, హనుమంతరావు, వీరాంజనేయులు, తోట నాని, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో సంపూర్ణ ఆరోగ్యం

**వేటపాలెం ,పెన్ పవర్,జులై 28**

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో వినియోగదారులకు సంపూర్ణ ఆరోగ్యం పందిళ్ళపల్లి లోని ప్రిపేర్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ఎం రవిచంద్ర అన్నారు. సోమవారం. పందిల్లపల్లి ప్రిపేర్ సంస్థ కార్యాలయంలో మండలంలోని బచ్చులవారిపాలెం కొత్తపాలెం చల్లారెడ్డి పాలెం, అక్కయ్యపాలెం ,గ్రామాలకు చెందిన రైతులకు ప్రకృతి వ్యవసాయం పద్ధతులలో కూరగాయలు, ఆకుకూరలు పండించు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. గత మూడు సంవత్సరాలుగా సంస్థ లో పనిచేయుచున్న గ్రామాల్లోని రైతులకు శిక్షణ, అవగాహన, కల్పించారు. ప్రకృతి వ్యవసాయంతో రైతుకు ఖర్చులు తక్కువ, లాభాలు ఎక్కువగా ఉంటాయని వారు పేర్కొన్నారు పంటలలో వచ్చు చీడపీడలు పురుగులు తెగుళ్ల నుండి రక్షణ కొరకు జీవామృతం మరియు కషాయాలు ,నూనెల కషాయాలతో పూర్తిగా నివారించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా బచ్చల వారి పాలెం, కొత్తపాలెం, చల్లారెడ్డి పాలెం, అక్కయ్యపాలెం గ్రామాలకు చెందిన రైతులకు రూ.6,10,000/-రుణాల రూపేనా అందించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు టీ .ఆశ,ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ ప్రసన్న, కుమార్ రెడ్డి ,సిహెచ్ మయూరి, ఎస్వీ రమణారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.




# మాజీ జాతీయ క్రీడాకారుడు శ్యామ్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటా అంజిబాబు

## శ్యామ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నా క్యాంటీన్ ద్వారా అన్నదానం





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 28**

బాపట్ల ఖ్యాతిని జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మాజీ జాతీయ క్రీడాకారుడు శ్యామ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బాపట్ల క్రీడాకారుల తరఫున, శ్యాం ప్రాణ మిత్రుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ క్రీడాకారుడు, గంట అంజిబాబు నేతృత్వంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులకు చేయూతనిస్తూ ఆర్థిక శాఖ అందజేశారు. అలాగే శ్యామ్ పేరిట బాపట్ల అన్న క్యాంటీన్ నందు మూడు పూట్ల అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రాణ స్నేహితుడు గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట అంజిబాబు మాట్లాడుతూ, బాపట్ల ఖ్యాతిని జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచిన మాజీ జాతీయ క్రీడాకారుడు శ్యామ్ లేని లోటును పూర్చలేము అన్నారు. అదేవిధంగా బాపట్ల నడిబొడ్డున శ్యామ్ తండ్రి అయినా ఉడిపి సుబ్బారావు గురించి తెలియని వారు ఉండకపోవడం శోచనీయం. శ్యామ్ క్రీడ రంగంలోనే కాక, పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించి ప్రతి సంవత్సరం నిరుపేద క్రీడాకారులకు క్రీడ కిట్లను, విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలను, నోట్ బుక్స్ ను పంపిణీ చేసేవారని శ్యామ్ మిత్రుడు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంటా అంజిబాబు పేర్కొన్నారు. శ్యాము ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అన్న క్యాంటీన్ నందు నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంట రాములు, కాంగ్రెస్ నాయకులు ధోనిపూడి దేవరాజ్, డీలర్ ఆంజనేయులు, గిడ్డి శ్రీనివాసరావు, బక్క రోశయ్య, ఎస్.కె బాజీ, గంట చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

## ఎమ్మెల్యే ఆనందబాబు...

**భట్టిప్రోలు, పెన్ పవర్ జులై,28**

నేతన్నల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం మండలంలోని ఐలవరం గ్రామంలో శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనారుషి,పద్మశాలీయ కళ్యాణ మండపంలో జరిగిన సభకు చేనేత జౌళి శాఖ ఏడిఓ పడమట వెంకటరావు అధ్యక్ష వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ నేత కార్మికుల వర్క్ షెడ్డుల కొరకు ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష ఇరవై వేల రూపాయలు అందిస్తున్నదన్నారు. గతంలో ఒక్కొక్కరికి రూ 60,000 లు ఇవ్వటం జరిగిందని,రెండో విడతగా నేడు 35 మందికి రూ 21 లక్షల విలువైన చెక్కులను అందించడం జరుగుతున్నదని ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా త్రిఫ్ట్ ఫండ్ కింద 54 మందికి ఏడు లక్షల రూపాయలు అందించడం జరిగిందన్నారు. గ్రామానికి సంబంధించి చెరుకుపల్లి-భట్టిపోలు మెయిన్ రోడ్డుకు పోయే ప్రధాన రహదారి ఏడు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని,కూటమి ప్రభుత్వం వచ్చిన మొదట్లోనే రూ 50 లక్షల నిధులను కేటాయించి సిమెంట్ రోడ్డుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నేతన్నలకు మరిన్ని రాయితీలు కల్పిస్తుందని ఎమ్మెల్యే ఆనందబాబు భరోసా కల్పించారు.సభలో నేతన్నలకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు నోటు పుస్తకాలను 200 మంది విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగా సామి రెడ్డి వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,చేనేత శాఖ డివో .డి వెంకటేశ్వరరావు, భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా, జడ్పిటిసి సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, మాచర్ల నాగరాజు, దీపాల శివప్రసాద్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,అధిక సంఖ్యలో చేనేత కార్మికులు,మహిళలు పాల్గొన్నారు.





# పేదరికం లేని సమాజం కోసం ఉన్నత స్థితిలో ఉన్నవారు సహకారం అందించాలి -ఎమ్మెల్యే గళ్ళా మాధవి




**పెన్ పవర్, గుంటూరు, జులై.28**

పేదరిక నిర్మూలన కోసం సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆర్థికంగా నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పీ-4 పథకాన్ని ప్రవేశపెట్టిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు ఎల్వీఆర్ క్లబ్ లో చార్టెడ్ అకౌంటెంట్స్ తో ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశం నిర్వహించారు. సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న చార్టెడ్ అకౌంటెంట్స్ పేదరిక నిర్మూలనకు సహాయసహకారాలు అందించాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేసారు. దీనికి చార్టెడ్ అకౌంటెంట్స్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఈ రోజు చార్టెడ్ అకౌంటెంట్స్ తో సమావేశం నిర్వహించి వారిని పీ4 కు మార్గదర్శులుగా మార్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరటం జరిగింది.యాగంటి దుర్గారావు, శివ, దామంచర్ల శ్రీనివాసరావుల నేతృత్వంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసాము. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ - 4 ఏర్పాటు ఆలోచనను చార్టెడ్ అకౌంటెంట్స్ అభినందించటం జరిగింది. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో పేదరికం లేని సమాజం కోసం చంద్రబాబునాయుడు చేస్తున్న కృషికి తమ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అవకాశం ఉన్నంత వరకు విద్య, వైద్యంతో పాటు, ముఖ్యమైన అవసరాలు కావాల్సిన వారికి తీర్చే మార్గదర్శులుగా తయారవ్వాలన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో 20వేల బంగారు కుటుంబాలను గుర్తించామని, ఆగస్టు 15 లోపు బంగారు కుటుంబాలకు మార్గదర్శుల గుర్తింపు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# రూ.50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణమునకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, జులై.28**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం 23వ డివిజన్ మస్తాన్ బాబా దర్గా వెనుక క్రాస్ నుండి చక్కల బజార్ వరకు రూ.50 లక్షలతో 100 మీటర్ల సిసి రోడ్డుకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేసారు.ఈ సందర్భముగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కంకరగుంట బ్రిడ్జి నుండి 3 బొమ్మల సెంటర్ వరకు బీటీ రోడ్డును నిర్మించామని, అదే విధముగా గత వైసిపి నేతలు పోకడలతో చేతులెత్తేసిన కాంట్రాక్టర్లతో మాట్లాడి దర్గా వెనుక రోడ్డు కొంత మేర పూర్తి చేయించామని, మిగిలిన రోడ్డుకు ఈ రోజు శంకుస్థాపన చేసి, త్వరలోనే ప్రజలకు అందుబాటులో తీసుకోస్తామని, ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయలతో అభివృద్ధికి బాటలు వేస్తున్నామని, గుంటూరు పశ్చిమను అభివృద్ధి దిశగా నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని , ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరికి మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.ఈ కార్యక్రమంలో లామ్ వర్ధన్ రావు, గంటా మౌలిక సాదు రాజేష్,దళవాయి కిశోర్,దర్శనపు యాకోబు,తోట సాంబశివరావు, ఖాన్, లామ్ నవమి,పులి పృధివి, రత్న కుమారి, ఆళ్ల హరి, మొవ్వ వేణు బాబు తదితరులు పాల్గొన్నారు.

# గంటా నవీన్‌కు జన్మదిన శుభాకాంక్షలు ప్రముఖులు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూలై 28**

సాయి తేజ కన్‌స్ట్రక్షన్స్ అధినేత, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గంటా నవీన్ సోమవారం తమ పుట్టినరోజును జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు సన్నిహితులు, శ్రేయోభిలాషులు, వ్యాపార భాగస్వాములు సాయి తేజ కన్‌స్ట్రక్షన్స్ సిబ్బంది తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

